తాత్కాలికంగా ప్రజావాణి రద్దు

పెద్దపల్లి, మార్చి16: పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నామని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల విధుల్లో జిల్లా అధికారులు, సిబ్బంది నిమగ్నమైనందున ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

General Notice

Notice through Publication

To whom so ever may concern

1) Onteddu Inyasamma
2) Mathangi Saritha
3) Mathangi Sunitha
4) Mathangi Vinay Kumar
5) Mathangi Uday Kumar
6) Mathangi Ajay

The named persons have preferred suit for declaration that the above said parties are Class-I Legal heirs of Mathangi Narsaiah. If any one have objection for the declaration that the above said person are legal heir of Late Mathangi Narsaiah They can filed objections are submit there written arguments to below address.

Hence the Notice

Sd/- **Abdul Arif Shareef**
Advocate
R/o. B46, Gouthaminagar, FCI, Godavarikhani, Ramagundam. Cell: 96667 46574

రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ప్లాంట్‌ల నిర్మాణానికి భూమిపూజ

గోదావరిఖని, మార్చి 16: సింగరేణి ఆర్జీ-1 ఏరియాలో 35 ఎంఎల్‌డీ రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ప్లాంట్ నిర్మాణానికి సింగరేణి డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్ శనివారం భూమిపూజ చేశారు. జీడీకే-1,3 గని ఫ్యాన్ హౌస్ సమీపంలో 35 ఎంఎల్‌డీ ప్లాంట్ నిర్మాణం చేపట్టారు. సింగరేణి ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సింగరేణి క్వార్టర్లకు శుద్ధమైన తాగునీటిని అందించేందుకు రూ. 18 కోట్లతో 35 ఎంఎల్‌డీ రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ప్లాంట్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆర్జీ-1, గోదావరిఖనికి 20 ఎంఎల్‌డీ కెపాసిటీ, ఆర్జీ-2,3కి 15 ఎంఎల్‌డీ కెపాసిటీ ప్లాంట్లను ఏడాదిలోగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సివిల్ జీఎం నారాయణ, ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, సీఎంవోఐఏ ప్రధాన కార్యదర్శి నర్సింహులు, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, పెద్దెల్లి ప్రకాశ్, బొంతల రాజేశ్, దాతు శ్రీనివాస్, సీఎంవోఐఏ అధ్యక్షుడు మల్లేశ్, అధికారులు రామ్మోహన్, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, రామ్మూర్తి, చంద్రశేఖర్ తదితరులున్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి

మంథని, మార్చి 16: సీపీఎస్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి బండిపెల్లి పరశురామ్ అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ కుమార్ మాట్లాడుతూ.. న్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. కాలయాపన చేస్తే ఉద్యమిస్తామని హెచ్చరించారు. నాయకులు సూద రాజేందర్, తిరుపతి, ఎల్లయ్య, రావుల రమేశ్, రాములు, కోల రాజమల్లు, దేవదానం, చంద్రశేఖర్, రాంబాబు, కుమారస్వామి, శ్రీనివాస్, బాలయ్య, రాంనారాయణ ,కొమురెల్లి, తిరుపతి,సుధాకర్‌రెడ్డి, అవినాశ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై వెల్లువెత్తిన నిరసనలు

పెద్దపల్లి : రాస్తారోకో చేస్తున్న దాసరి మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

మంథని : రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మారం: రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకుల డిమాండ్
- జిల్లాలో ప్రధాని దిష్టిబొమ్మల దహనం
- మోదీ, ఈడీ డౌన్.. డౌన్ అంటూ నినాదాలు

పెద్దపల్లి/గోదావరిఖని/మంథని/, మార్చి16: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అరెస్టు చేయడంపై జిల్లాలో పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. వెంటనే విడుదల చేయాలంటూ బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అరెస్టును నిరసిస్తూ ప్రధాని మోదీ దిష్టిబొమ్మలను దహనం చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

బీఆర్ఎస్‌పై కక్షపూరితంగా వ్యవహరిస్తున్న మోదీ

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ లేకుండా చేయాలని కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా గోదావరిఖని గాంధీ చౌరస్తాలో శనివారం నల్ల జెండాలతో నిరసన తెలిపారు. కవిత అరెస్టును తీవ్రంగా ఖండించారు. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కేంద్రంలోని బీజేపీ కుట్ర పూరితంగా వ్యవహస్తున్నదని ఆరోపించారు. కార్యకమంలో కార్పొరేటర్లు పెంట రాజేశ్, కృష్ణవేణి, జనగామ కవిత, కన్నూరి సతీశ్, నాయకులు మురళీధర్, బొడ్డు రవీందర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, నూతి తిరుపతి, జాహిద్ పాషా, మొగిలి, పిల్లి రమేశ్, దేవరాజ్, చల్ల రవీందర్, అడప శ్రీనివాస్,అచ్చ వేణు, అందె సదానందం, మాదాసు రాంమ్మూర్తి, తోకల రమేశ్, నిజా మొద్దీన్, ప్రశాంత్, ముద్దసాని సంధ్యారెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన

పెద్దపల్లిలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన ర్యాలీ తీశారు. రాజీవ్ రహదారిపై బైఠాయించి నల్ల జెండాలతో ధర్నా చేశారు. కొంత మంది బీఆర్ఎస్ నాయకులు మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ దిష్టి బొమ్మను దహనం చేశారు. మోదీ.. ఈడీ డౌన్ డౌన్ అంటూ నినాదా లు చేశారు. ధర్నా విరమించాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని ఎస్ఐ లక్ష్మణ్‌రావు కోరారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్ట్ చేయడంపై మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌చార్జి దాసరి మనోహర్‌రెడ్డి మండిపడ్డారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు నూనేటి సంపత్, బండారి శ్రీనివాస్, ఉప్పు రాజ్‌కుమార్, మార్కు లక్ష్మణ్, ప్రేమ్‌చందర్‌రావు, శ్రీనివాస్, పూదరి చంద్ర శేఖర్, హన్మంతు, పెద్ది వెంకటేశ్, సలేంద్ర కొమురయ్య, రాములు, లక్ష్మణ్, సదయ్య, తీగల సదయ్య, కాసిపాక వాసు, రవీందర్ పాల్గొన్నారు.

మంథనిలో ఆందోళన

ఎమ్మెల్సీ కవిత అరెస్టును నిరసిస్తూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారు. రోడ్డుపైనే బైఠాయించి బీజేపీ, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బీఆర్ఎస్ నాయకుల ధర్నా, నిరసనతో ప్రధాన రహదారులపై వాహనాలు నిలిచి పోయాయి. ఎస్ఐ వెంకటకృష్ణ బీఆర్ఎస్ నాయకులతో ధర్నా విరమింప చేయించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎగోలపు శంకర్‌గౌడ్, సీనియర్ నాయకుడు తగరం శంకర్‌లాల్ మాట్లాడారు. బీఆర్ఎస్‌పై బురద జల్లి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకు ఎమ్మెల్సీ కవితను కేంద్రంలోని బీజేపీ అరెస్టు చేయించిందని ఆరోపించారు. ఆందోళనలో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మారంలో రాస్తారోకో

ధర్మారం,మార్చి16 : మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్ ఆధ్వర్యంలో నాయకులు ధర్మారంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. దీంతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచి పోయాయి. బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎస్ఐ టీ సత్యనారాయణ నాయకులతో రాస్తారోకో విరమింప జేశారు. నంది మేడారం పీఏసీఎస్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, ఎంపీటీసీలు తుమ్మల రాంబాబు,దాడి సదయ్య, మిట్ట తిరుపతి, మండల కోష్షన్ సభ్యుడు ఎండీ రఫి, ఏఎంసీ మాజీ చైర్మన్ గుర్రం మోహన్ రెడ్డి, నాయకులు చొప్పరి చంద్రయ్య, పూస్కూరు జితేందర్‌ర్ రావు, నాయకులు గుజ్జేటి కనకలక్ష్మి, ఆవుల లత, దేవి రేణుక, కాంపెల్లి అపర్ణ,మోకెనపల్లి రాజమ్మ, మార్క సంధ్య, దొనికెని తిరుపతి, కూరపాటి శ్రీనివాస్, నాడెం శ్రీనివాస్, అజ్మీరా మల్లేశం,భారత స్వామి, దేవి వంశీకృష్ణ, నాయకులు పాక వెంకటేశం, ఆవుల శ్రీనివాస్,దేవి రాజేందర్,ఆవుల వేణు,అయిత వెంకట స్వామి, ముత్యాల చంద్ర శేఖర్,బాలసాని తిరుపతి, మానుపాటి సాగర్ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, BADAVATH LAXMI W/o Raju, Age: 37, Occ: Business, H.No. 11-22/8A, OLD THANDA KANNALA PALAKURTHY PEDDAPALLI WHEREAS the Vendor is the sole and absolute owner of the agricultural land having extent of 0.0400 Ac.Gts Survey No. 104-105/3/2, KANNALA (V) PALAKURTHY (M), PEDDAPALLI District having TD-cum-pass Book Number T20090131535, లో కల ఈ హద్దులు.

తూర్పు : ESLAVATH RAJESHAM
పడమర : BADAVATH RAMULU
ఉత్తరం : ESLAVATH RAMESH
దక్షిణం : CC ROAD

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వాసిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★KNR సుభాష్‌నగర్‌లోని పుల్లెల హాస్పిటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (డిగ్రీ & కంప్యూటర్ నాలెడ్జ్), ఫార్మాసిస్ట్, డిఫార్మసీ/బీఫార్మసీ, నర్సింగ్ స్టాఫ్ (ANM/GNM) కావలెను. స్వయంగా సంప్రదించగలరు.
NTK-317415

★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

15 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులు

గోదావరిఖని, మార్చి 16: సింగరేణి ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో మెడికల్ ఇన్వాలిడేషన్, చనిపోయిన ఉద్యోగుల డిపెండెంట్లు 15 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులను జీఎం చింతల శ్రీనివాస్ శనివారం అందజేశారు. వీరందరికి ఆర్జీ-1లోనే పోస్టింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం రామ్మోహన్, ఏజీఎం లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ నాయకులు ఆరెల్లి పోచం, సీఎంవోఐఏ అధ్యక్షుడు మల్లేశ్, పీవో శ్రావణ్ కుమార్, సూపరింటెండెంట్ మల్లీశ్వరి ఉన్నారు.

నగరంలో తనిఖీలు

కోల్‌సిటీ, మార్చి 16 : రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ నగరంలోని లక్ష్మీనగర్, కళ్యాణ్ నగర్‌లోని పలు దుకాణాల్లో శనివారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 50 కిలోల నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకోవడంతోపాటు ఆయా దుకాణాల నిర్వాహకుల నుంచి మొత్తం రూ.9వేలు జరిమానాగా వసూలు చేశారు.ఈ తనిఖీలో హెల్త్ అసిస్టెంట్లు కిరణ్, వైకుంఠం, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ శానిటరీ సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం జిల్లా కన్వీనర్‌గా సతీశ్

నియామక పత్రం అందుకుంటున్న సతీశ్

పెద్దపల్లి, మార్చి16: మున్నూరు కాపు సంఘం మహాసభ జిల్లా కన్వీనర్‌గా ఇనుముల సతీశ్ నియమితులయ్యారు. ఈమేరకు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర రావు హైదరాబాద్‌లోని కార్యాలయంలో సతీష్‌కు నియామక పత్రం అందించారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా కన్వీనర్‌గా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర రావు, రాష్ట్ర కార్యవర్గానికి సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ రాష్ట్ర కార్యదర్శి కొంతం సురేష్ బాబు , మహాసభ మ్యారేజ్ బ్యూరో కన్వీనర్ కొమ్ము శ్రీనివాస్, కొరివి వేణుగోపాల్, అయిలి శ్రీనివాస్, మంగు ఆనంద్ కుమార్ , కందికట్ల భాస్కర్, కంచుకట్ల ప్రకాష్, అనాసి కృష్ణారావు, బాషెట్టి దయానంద్ , అనంతుల ప్రహ్లాద్, చలిమెల రమేష్ కుమార్, చలిమెల శ్రవణ్ కుమార్ తదితరులున్నారు..

సీసీ రోడ్డు ప్రారంభం

ముత్తారం, మార్చి 16: మైదంబండలో డీసీసీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం రోడ్డు నిర్మాణ పనులను శనివారం ఇక్కడ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బియ్యని శివకుమార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో బోరు నిర్మాణం

రామగిరి, మార్చి 16: కల్వచర్ల లో రేండ్ల వెంకటయ్య స్మారకార్థం శ్మశాన వాటిక సమీపంలో స్నానాలు ఆచరించడానికి రేండ్ల శారద కుమారస్వామి తమ సొంత ఖర్చులతో బోరు నిర్మాణం చేపట్టారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు రేండ్ల కొమురయ్య, బూస బాపు, బూస కనకయ్య, రౌతు కిష్టయ్య, తిరుపతి, అశోక్, రాజమౌళి, సత్యనారా యణ, రేండ్ల కృష్ణమూర్తి, తోట శంకర్ ఉన్నారు.

లక్ష్యంతో చదివితే విజయం వరిస్తుంది

ఫ్యాషన్ షోలో విద్యార్థినుల ర్యాంప్ వాక్

పెద్దపల్లి కమాన్, మార్చి 16 : విద్యార్థులు లక్ష్యంతో చదివితే విజయం తప్పక వరిస్తుందని ట్రినిటీ విద్యాసంస్థల ఫౌండర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం డిప్లొమా వార్షికోత్సవం (అల్విదా 2కే24) నిర్వహించారు. దాసరి మనోహర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. డిప్లొమాలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు, క్రీడా పోటీల్లో రాణించిన వారికి దాసరి మనోహర్‌రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళా శాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేశ్, రాజిరెడ్డి, డాక్టర్ నటరాజన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఠాణాల తనిఖీ

అంతర్గాం, జ్యోతినగర్, మార్చి 16: రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాసులు శనివారం అంతర్గాం, రామగుండం ఠాణాలను శనివారం తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. పోలీసు సిబ్బంది వివరాలు, పనితీరు, ఠాణా పరిధిలోని గ్రామాల్లో జరుగుతున్న నేరాలపై ఆరా తీశారు. నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై చర్చించిన సీపీ పలు సూచనలు చేశారు. ఇక్కడ గోదావరిఖని ఏసీపీ రమేశ్, రామగుండం పోలీసు సర్కిల్ సీఐ అజయ్‌బాబు, ఎస్ఐలు వెంకట్, సతీశ్, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులపై శ్రద్ధ చూపాలి

పెద్దపల్లి కమాన్, మార్చి 16 : తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులపై శ్రద్ధ చూపాలని కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ అన్నారు. పెద్దపల్లి అమర్‌నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్, పాఠశాల వార్షికోత్సవానికి కలెక్టర్ హాజరయ్యారు. అనంతరం అదే ప్రాంగణంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పీఎం షేక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజులత, ఎంఈవో సురేందర్‌కుమార్, ప్రత్యేకాధికారి వై. తిరుపతిరావు, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులున్నారు.

నేడు బీఆర్ఎస్ శ్రేణులతో మాజీ మంత్రి కొప్పుల సమావేశం

కమాన్‌పూర్, మార్చి 16: బీఆర్ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం ఉంటుందని, పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరవుతారని పార్టీ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, రామారావు తెలిపారు. ముందుగా మండలంలోని ఆదివరాహ స్వామిని దర్శించుకుంటారని తెలిపారు. అనంతరం సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు, హాజరు కావాలని కోరారు.

ముత్తారంలో..

ముత్తారం, మార్చి 16: మండల కేంద్రంలో నేడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ హాజరవుతారని పేర్కొన్నారు. మధ్యాహ్న 2.30 గంటలకు శ్రీ సరస్వతి విద్యాలయంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

వృద్ధుడి ఆత్మహత్య

జ్యోతినగర్, మార్చి 16: ఎన్టీపీసీ అన్నపూర్ణకాలనీకి చెందిన బచ్చు నారాయణ(85) ఒంటరి తనం భరించలేక జీవితంపై విరక్తి చెంది శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు. కొడుకు కోడలు హైదరా బాద్‌కు వెళ్లగా ఇంటి వద్ద ఉన్న బచ్చు నారాయణ ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్ నుంచి కొడుకు బచ్చ శంకరయ్య ఫోన్ చేయగా లిఫ్ట్ చేయకపోవడంతో అనుమానం వచ్చి ఇంటి పక్క వారిని సంప్రదించారు. వారు ఇంటి వెనుక ద్వారం నుంచి ఇంటి లోప చూసేసరికి బచ్చు నారాయణ చనిపోయి ఉన్నాడు. కుమారుడు ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

న్యాయసేవలపై అవగాహన పెంచుకోవాలి

- ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి , జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ డీ హేమంత్‌కుమార్

పెద్దపల్లి కమాన్, మార్చి 16 : లీగల్ సర్వీసెస్ అథారిటీ అందించే ఉచిత న్యాయ సేవలపై అవగాహన పెంచుకోవాలని, సామాన్య ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ గురించి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి, లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ డీ హేమంత్‌కుమార్ సూచించారు. పెద్దపల్లిలోని రంగంపల్లి కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో జడ్జి డీ హేమంత్‌కుమార్ పాల్గొన్నారు. లోక్ అదాలతో వచ్చిన కేసులను పరిశీలించి మాట్లాడారు. జిల్లాలోని కోర్టులలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు 2166, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కేసులు 8622, ఈ చలానా కేసులు 1,69,343 పరిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం. అర్జున్, జూనియర్ సివిల్ జడ్జి రాణి, పెద్దపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 16: గోదావరిఖనిలోని మున్సిఫ్ కోర్టు కాంప్లెక్స్‌లో మెగా లోక్ అదాలత్ శనివారం నిర్వహించారు. గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ జడ్జి ఆర్ రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్ దుర్వ మాట్లాడారు. లోక్ అదాలత్‌తో రాజీ కుదుర్చుకున్న కేసులకు అప్పీళ్లకు అవకాశం ఉండదన్నారు. ఇక్కడ గోదావరిఖని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నంది రవీందర్, నహీద ఫర్వీన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేడ చక్రపాణి, ప్రధానకార్యదర్శి బోడ సమ్మయ్య, లోక్ అదాలత్ సభ్యులు మహేశ్వరం రాగిణి, గోశిక ప్రకాశ్, గుల్ల రమేశ్, ముస్కే రవికుమార్, చెల్కల పద్మజ, ముచ్చకుర్తి కుమార్, గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్, వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎక్సైజ్ సీఐ మంగ ఉన్నారు.

ధర్మారం,మార్చి16: నంది మేడారం జూనియర్ సివిల్ కోర్టులో లోక్ అదాలత్‌ను జడ్జి ఎన్.వెంకట్ సచిన్ రెడ్డి ప్రారంభించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నార అశోక్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఆకారి రాజేశం, లోక్ అదాలత్ సభ్యులు గడ్డం లింగారెడ్డి,నూనె సత్యనారాయణ, ఎంపెల్లి ప్రకాశ్, భీమారపు సంపత్, ఎన్ రజిత, సందీప్ కుమార్, రమణ, కోర్టు సిబ్బంది,కక్షిదారులు,ఎస్సై-2 అశ్విని,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సుల్తానాబాద్, మార్చి 16 : సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టులో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. 230 కేసులు పరిష్కరించినట్లు సివిల్ జడ్జి ప్రియాంక తెలిపారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి జోగుల రమేశ్, ఏపీపీ శ్యాం ప్రసాద్, ఏజీపీ మేకల తిరుపతిరెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు అలూరి శ్రీనివాస్‌రావు, సుల్తానాబాద్, జూలపల్లి, శ్రీరాంపూర్ ఎస్సైలు శ్రావణ్‌కుమార్, శ్రీధర్, ఓంకార్ యాదవ్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓసీపీ-1 ఉద్యోగుల పనితీరు భేష్

యైటింక్లయిన్ కాలనీ మార్చి 16 : సింగరేణి సంస్థ ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 ఉద్యోగుల పనితీరును సీఅండ్ఎండీ బలరాం అభినందించారు. శనివారం ప్రొడక్షన్ డే లో భాగంగా 20.50గంటల్లో షవల్స్‌తో రోజువారి ఉత్పత్తికి అదనంగా 5వేల టన్నుల బొగ్గును అధికంగా ఉత్పత్తి చేయడంపై వీడియో కాన్ఫరెన్స్‌లో ఉద్యోగులను అభినందించారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల్లో ఓసీసీ-1 ప్రథమ స్థానంలో ఉండి ఇతర ప్రాజెక్టులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. ఇదే స్ఫూర్తితో మరింత ముందుకు సాగాలని సూచించారు. వీసీలో జీఎం ఎన్ సుధాకర్ రావు, కార్పొరేట్ జీఎం సుభాని, ఎస్ఓటు డైరెక్టర్ లలిత్‌కుమార్, పీఓ రాధాకృష్ణ, అధికారులు చంద్రశేఖర్, శ్రీనివాస్, ఉదయ్‌హరిజన్, పీఎం రవీందర్‌రెడ్డి, కార్మిక సంఘాల నాయకులు డీటీ రావు, గడ్డం తిరుపతి పాల్గొన్నారు.

ఎన్టీపీసీలో కమ్యూనికేషన్ వర్క్‌షాప్

జ్యోతినగర్, మార్చి 16: రామగుండం ఎన్టీపీసీ యాజమాన్యం శనివారం ఎన్టీపీసీ ఈడీసీ హాల్‌లో సీనియర్ ఎగ్జిక్యూటీవ్‌లకు కమ్యూనికేషన్ వర్క్‌షాప్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కేధార్ రంజన్‌పాండు ఈ కార్యక